సుబ్బారావుకి పెద్దకష్టం వచ్చింది. దానివలన మనసుకి నిలకడలేక, వేళకి తిండిలేక ఆరోగ్యం కూడ చెడిపోయింది. ఈయనకి వచ్చిన ఆపదని ఒక్క రేలంగిస్వాములే తీరుస్తాడని సన్నిహిత మిత్రుడు సలహా ఇచ్చాడు. సుబ్బారావు నేరుగా రేలంగిస్వామి వద్దకు వెళ్ళాడు.

ఆయన దర్శనం సత్వరం లభిస్తే అతని గొప్పతనం ఇక ఏముంది? ఎలాగయితేనేం ఏ అడ్డగాడిదలనో బ్రతిమలాడి ప్రవేశం పొందాడు.

లావుగా పైనుంచి క్రింది వరకు ఒకే రకంగా పొట్టిగా వున్న వ్యక్తి ధ్యానముద్రలో ఉన్నాడు. పట్టు కాషాయం వస్త్రాలు. మెడనిండా ఏవో దండలు ఉన్నాయి. ముఖమండలాన్ని చూస్తే హాస్యం పొంగి నట్టుంది. అప్పుడే అంగడిలోకి వచ్చిన తాజా పత్రికలాగ కళగానేవుంది ముఖం.

"స్వామీ! ఈ దాసుణ్ణి రక్షించండి. నాకు వచ్చిన ఆపదనుంచి గట్టెక్కించండి. మీరు నా కోసం హిమాలయం నుంచి వచ్చారు. ఆ దేవుడు నా రాత బాగుండే పంపాడు కాబోలు!" సుబ్బారావు దభీమని రేలంగిస్వామి ముందు బోర్ల పడ్డాడు. కాస్త ముక్కుపైన చర్మం పైకి వచ్చింది. ఆ బాధ సుబ్బారావు ప్రార్థనలో కలిసిపోయింది. అదికాస్త రేలంగిస్వామి ధ్యానాన్ని భంగం చేసింది.

స్వామి కనులు తెరిచాడు. సుబ్బారావుని చూసి తిరిగి కనులు మూసుకొన్నాడు.

సుబ్బారావుకి సందేహం ఒకటి కల్గింది. ఈ స్వామిగారికి కూర్చుని నిద్రపోయే అలవాటు లేదు కదా!?!

తను కాలేజీ చదివే రోజుల్లో సుబ్బారావు మిత్రుడు బాబు కళ్ళు తెరచుకొని నిద్ర తీసేవాడు. లెక్చరర్లు ఏ మాత్రం పసికట్టేవారు కాదు. ఎవరికయినా ఇది అపనమ్మకంగా అనిపిస్తే ఎవరూ ఏమిచేయ లేరు. కొంపదీసి బాబులాటి కేస్ కాదు కదాని పెద్ద శంక బయల్దేరింది.

అదృష్టవశాత్తు రేలంగి స్వామి కళ్ళు తెరిచాడు.

"స్వామీ!" మరి ఎక్కడ కళ్ళు మూసుకొంటాడో నన్న తొందరలో అరిచినంత పనే చేశాడు సుబ్బారావు.

"భక్తా! దిగులు వలదు."

"స్వామీ! మీరే నన్ను రక్షించాలి. ఈ ప్రపంచంలో నా కెవరూ లేరు."

"భయం వలదు. అన్నిటికీ నేను వున్నాను."

"మీకేం స్వామీ! ఏ.సి. రూమ్‌లో ఉండి కూల్‌గానే అంటారు. నాలాంటి చిరుద్యోగికి ఈ సమాజంలో ఎన్ని చిక్కులు. ఎన్ని తిప్పలూ!" దీర్ఘం తీస్తూ బాధని విన్నవించుకొన్నాడు.

"నీ దుఃఖం ఏమిటి? నీకు వచ్చిన ఆపదని అతిగా నటించడం తగ్గించి చెప్పు నాయనా."

"చిత్తం స్వామీ! నాది ఒక చిత్రమైన సంసారం."

"ఏమిటి?"

"అంతా చెప్తాను వినండి. మా ఆవిడ మాణిక్యం అందంగానే వుంటుంది. కాని చూస్తూనే గుండె వేగం హెచ్చుతుంది."




# రోలు-మద్దెల

బద్వేలి రమేష్

"అంత అందమైనదా?" రేలంగి నోటిలో నీళ్ళు ఊరాయి.

"అందం వల్లకాదు భయంచేత! గుండెలో దడ."

## 1

సుబ్బారావుకి మాణిక్యానికి ఓసుముహూర్తంలో పెళ్ళయింది. పడకగదిలో వేడివేడిగా మరుగుతున్న సుబ్బారావు స్వప్నాన్ని చెరిపివేస్తూ మాణిక్యం కాళ్ళగజ్జెలు ఘల్లు ఘల్లు మన్నాయి. సుబ్బారావు గుండె జల్లు మంది.

అమ్మలక్కల కిలకిలలు తగ్గాక సుబ్బారావు వాకిలి గడియ బిగించాడు— బెదురుని అణుచుకొంటూ.

"కూర్చో."

మాణిక్యం వయ్యారంగా స్టూలుమీద పాలగ్లాసు వుంచింది.

ఎవరికి ఏమి మాట్లాడాలో మొదట తోచ లేదు. సడన్‌గా మాణిక్యం "మీరు తెలుగు సినిమాలు చూడరా" అని అడిగింది. ఈ ప్రశ్నకు కంగారుపడి పిమ్మట హాయిగా నవ్వేశాడు.

అతను ఆమె పెదవులని అందుకోవాలని దగ్గరగా వచ్చాడు. మాణిక్యం ముఖం వెంటనే ప్రక్కకు తిప్పుకొంది.

"సిగ్గా."

"........"

"భయమా. ఇది తప్పు కాదు."

"........"

"అబ్బె! అదేం కాదు. మీ నోటి నుంచి దుర్వాసన వస్తోంది."

"అంటే మనకు ఎడబాటేనా" దిగాలు పడుతూ సుబ్బారావు.

"మీరు పళ్ళుతోముకోవడానికి ఏ పేస్ట్ వాడుతారు?"



లంబోదర లకుమికర
ఫొటో : వాయకుల ఆంజనేయులురెడ్డి. దుద్దేడ

"రింగిజ్."

"ఛ అదీ ఒక పేస్టేనా? నేనెప్పుడూ నా దంత పరిశుభ్రతకి "జాంబాయిట్" పేస్టునే వాడతాను. రోజుకి రెండుసార్లు తోముతాను."

"అలాగా!"

"మరి మీ రెన్నిసార్లు తోముతారు?"

"ఒక్కసారే. అదీ అంతంతమాత్రమే!"

"ఇలా అయితే కష్టం. మీరు దయచేసి జాంబాయిట్ టూత్‌పేస్ట్ వాడండి."

"అలాగే. తప్పుతుందా."

"లేవండి పళ్ళు తోముకుందురుగాని. ఇద్దరం ఈ సింక్ దగ్గరే కడుక్కుందాం. నేను తోముకుని రావాలనుకున్నాను, కుదరలేదు."

ఆమె సుబ్బారావు అసలు తాపత్రయాన్ని గమనించనేలేదు.

"ఈ పడకగదిలో ఇదంతా నేను ముందే మా తమ్ముడితో ఏర్పాటు చేయించాను."

జాంబాయిట్ టూత్‌పేస్ట్ కదుపును గట్టిగా నొక్కింది. వేలడంత పొడవు వచ్చిన పేస్టును బ్రష్‌మీద వేసుకుని తాను తోముకోబోతూ అతనికి ఇచ్చింది.

"నా బ్రష్ లేదే"- ఆనందంగా సుబ్బారావు.

"భలేవారే ఇలా అంటారనే కొత్త బ్రష్ తెప్పించాను. తీసికోండి." మాణిక్యం తన బ్రష్ తీసికొంది.

మొదటి రాత్రి పళ్ళు తోమడమేమిటని సుబ్బారావుకి ఎంతగానో అడగాలని వున్నా మాణిక్యం సీరియస్‌గా తోముతూండడం చూసి తాను పరపర మని తోమ నారంభించాడు.

"అబ్బ! మీ రూ మీ యూనివర్శిటీ చదువు ఎందుకు? దండగ. అలా తోమ కూడదు" అంటూ ఇలా ఇలా అని చెప్ప సాగింది.

మొదటి రాత్రి పాఠం అది.



## 2

మాణిక్యం కాపురానికి వచ్చింది. తాను. తన భర్త! ఇంకఎవరూలేరు.'ఎంతహాయి!' అని సీరియల్ నిట్టూర్పు వొకటి వదిలింది.

ఉదయం త్వరగా లేచి శుభ్రంగా స్నానం చేస్తుంది. అంటే ఆమె అభిమానించే సబ్బు సగం అరిగి వుంటుంది. సుబ్బారావు చెవిలో లేవండీ అంటుంది. అతను లేవడు. అతని అరికాలపైన గోటితో గీకుతుంది. తర్వాత.... పెద్దలకి మాత్రమే.....

పళ్ళు తోముకోండి అంటూ బ్రష్ మీద విభూతి చారలాగ పేస్ట్ పెడుతుంది. సుబ్బారావు ప్రాణం ఉసూరు మంటుంది. కొత్త కాపురం గన్క ఏమీ అనడం లేదు. ఏదైనా అంటే మావారు పిసినారి అని గీతం పాడగలదు. అన్నట్టు మాణిక్యం కూనిరాగాలు తీస్తుంది.స్వరం మధురంగానే వుంటుంది కాబట్టి సుబ్బారావు ప్రాణం బ్రతుకుతుంది.

"సబ్బు రుద్దారా ముఖానికి?" కించిత్ కోపంగా మాణిక్యం!

లేదు.

ఎందుకని?

"స్నానం చేసినపుడు రుద్దుకొంటే పోలా''

"ఛ ఏమి పద్ధతి?! ఎప్పుడూ తాజాగా వుండాలి. అన్నట్టు మరిచాను. ఇంట్లో కోల్డ్‌క్రీం అయిపోయింది. తీసుకురావాలి."

"మొన్నే తెచ్చానే!"

"ఎంత వుందది. చిన్న గ్లాసంత. ఈసారి పెద్ద సైజు పట్రండి." కాఫీ గ్లాసు అందించి తుర్రుమని వంట గదిలోకి వెళ్ళింది.

ఒక గుటక వేసిన సుబ్బారావు కళ్ళను పెద్దవిగా చేశాడు.

"మాణిక్యం."

### తమ్మి

"క్లాసు రూమంతా ఏమిట్రా అలా వెతుకుతున్నావ్?" అడిగాడు రాము సోముని.



"ఏం లేదు. హెడ్ మాస్టర్ మన క్లాసు మీద ఒక కన్నేసుంచానన్నాడు. ఎక్కడేశాడా అని...." చెప్పాడు సోము.

—కొమ్మినేని ప్రసాద్. గుంటూరు

### ఏరోడ్రోం

ప్రేయసీ ప్రియులు ఇలా మాట్లాడుకుంటున్నారు.

"నేను వేసుకున్న 'విమానం' లాకెట్ బాగుందా ప్రసాద్!" అడిగింది స్వర్ణ. ప్రియుడు ప్రసాద్‌ని.

"విమానం ఎలా వున్నా ఏరోడ్రోం మాత్రం చాల బాగుంది" అన్నాడు ముద్దుగా.

—సిహెచ్వియార్. నిడుబ్రోలు

"అలా పిలవకండి. నన్ను "మనూ" అని పిలవమని చెప్పలా?" కిచెన్‌లో నుంచి ఆమె అదిలింపు.

"సరే ఏమిటి కాఫీని డిస్మిస్ చేశావా డింగోవిటా ఇచ్చావు!"

"అవునండి!" ఉదయం డింగోవిటా. సాయంత్రం డూష్.పడుకునేముందు పాలు. మీరు మధ్యాహ్నం రారుకదా నేనప్పుడు నాకిష్టం అయిన చిక్రు కాఫీ తాగుతాను."

"అన్యాయం!"

"మీకు కావాలా? ఆఫీసుకి వెళ్ళేముందు ఇస్తాలే."

"ఇంతఖర్చు చేస్తే ఎలా?"

"బాగుంది బ్రతకడం ఎలాగో తెలీదు." అంతటితో ఆగిపోయింది మాణిక్యం. సుబ్బారావు దాన్ని పొడిగించలేదు. లేకపోతే ఆమె తన అభిమాన రచయిత్రి గొబ్బెమ్మ రాసినఏదో ఒక నవల తీసికొని అక్కడికక్కడే అతడిని బ్రెయిన్ వాష్ చెయ్యగలదు.

సుబ్బారావు ఆఫీసుకెళ్ళాడుగాని-పెళ్ళాం చేస్తున్న ఖర్చుని తల్చుకుంటూ కడవలు కడవలుగా కన్నీరు కుమ్మరించాడు. దానికి తోడు ఆ రోజు సాయంత్రం విపరీతంగా వర్షం వచ్చిపడింది.అలాగే ఎలాగో సుబ్బారావు ఇల్లు చేరుకున్నాడు.

తలుపు తెరుస్తూనే భర్తకేసి దిగాలుగా చూసి "తడిసిపోయారా" అంది. "బట్టలు విప్పి ఈ పొడి గుడ్డలు వేసుకోండి. మీరు వచ్చేవేళకి జిక్కుతో రెడీగా వుండాలని చూశాను. ఇంట్లో అదీ లేదు బయటకెళదాం అంటే వానాకాలంలో బూందీ వారి చీర కట్టాలి అది లేదు. పైగా పూలపూల గొడుగు లేదు ...."

మాణిక్యం బుర్రలో స్క్రూలు గాని లూజు అయినాయాని వింతగా చూశాడు.

"ఏమిటి ఆ చూపు-వానలో తడిసి జ్వరం రాలేదు కదా? నేను మంచి భార్యను కాదు సుమండి." అంటూ చెంగుమని బయటకి గెంతి. వెంటనే తిరిగి వచ్చింది. చేతిలో నిగనిగలాడే జిక్కు సీసాతో.

"ప్రక్క ఇంటినుంచి తెచ్చాను. బెడ్ పైన పడుకొండి. రాస్తాను. కమ్మటి నిద్ర వస్తుంది. పడిశం (జలుబు) చిటికెలో మాయం అవుతుంది."

సుబ్బారావు ఛాతీపైన మాణిక్యం జిక్కు సీసానుంచి వెన్నముద్దలా తీసి పూసింది. అది చూసి సుబ్బారావు కళ్ళను ఠకీమని మూసికొని పెద్ద గుర్రుపెట్టాడు. (మరునటిరోజు ప్రక్క యింటివారికి కొత్త సీసాను తెచ్చి యిచ్చారు).

## 3

ఆరోజు ఆఫీసునుం వస్తూనే మాణిక్యం ఏడవడం చూశాడు.


"ఏం జరిగింది మనూ?"

"బుగ్గమీద చూడండి."

"ఏమైంది?"

"మొటిమ."

"అవి సహజమే కదా. మా అక్కయ్యకి



నెలకొకటి లేచి పకోడీలాగా మారేది"- తేలికగా అన్నాడు.

"మీకేం అలాగే అంటారు. మొటిమ బాధ ఏ ఆడదానికీ వద్దు"అంది కులుకుతూ.

"నా మొహానికి కాఫీ పౌడర్ కాస్త."

"ఇప్పుడు కాఫీ కాదు దూష్ తాగాలి!"

"ఏదో ఒకటి!! ఆ మొటిమకి మందు తెస్తాను"

"మీరు తెచ్చే క్రీమ్ ఫలితం ఇవ్వదు. నేను ఆమధ్య ఒక అడ్వర్టయిజ్‌మెంట్‌ని చూశాను. డింగో బంపటిక్ క్రీమ్ మొటిమలని మటుమాయం చేస్తుందట-పట్రండి."

"సరేకాని నీవు తయారుకా!"

"ఎక్కడికి?"

"మా ఆఫీసర్ ఇంట్లో సత్యనారాయణ వ్రతం. అందరినీ సతీ సమేతంగా రమ్మన్నాడు. వెళ్ళకపోతే ఆ యముడితో చాలా చిక్కు."

"క్షమించండి నేను రాను."

"మాణిక్యం"


"ఎలా అండి ఈ మొటిమ ముఖంతో వచ్చేది?"

"వెళ్ళేది సినిమాషూటింగ్‌కి కాదుకదా."

## ఇవ్వను

ముగ్గురు స్నేహితులు బార్‌లో ఇలా మాట్లాడుకుంటున్నారు:

రఫీ: నేను జయమాలినిని కట్నం లేకుండా పెళ్ళిచేసుకుంటా.



మల్లి: నేను ఓలి ఇచ్చి పెళ్ళి చేసుకుంటాను.

సత్యం: "అయ్యా. మీలాంటి తాగుబోతులకి ఇవ్వదలుచుకోలేదోయ్" అంటూ తూలుతూ బయటికి నడిచాడు.


—బి. మక్బూల్ హుసేన్, గుత్తి

"ఆడవారికి భక్తి లేదని చెప్పనుగాని మేమంతా అలా కలిసినప్పుడు చర్చించుకొనేది చీరలూ నగలే. అసలే మనది కొత్త జంట. నన్నిలా చూస్తే ఎంత అవమానం. ఇక నేను ఏ (చెత్త) తెలుగు సినిమాయో చూసి చావాల్సిందే."

"మనూ కాదనకు ప్లీజ్!"

కాసేపు రానంది. అయ్యో దేవుడా ఏది దారి అని విలపించింది. చివరకి ఒప్పుకొని భారత నారీమణి అనిపించుకొంది.

అక్కడ సత్యనారాయణ వ్రతానికి చాలమంది వచ్చారు. మాణిక్యం మొటిమని చూసి చాలమంది నిట్టూర్చారు. ఎవరూ ఆ మొటిమ అందంగా వుందనలేదు సరికదా ఎవరో ఏ మూలనుంచో, మాణిక్యం హారతి ఇవ్వడానికి లేచినపుడు.'అక్కయ్యా మొటిమలు లేచాయా'అని కీచుగా అన్నారు. ఆ మాట మొటిమ బాధకన్న ఎక్కువైంది.



మాణిక్యంకి భర్తపైన కోపం వచ్చింది.

ఒకసారి మాణిక్యం కాలేజీలో చదువు కొనే రోజుల్లో జరిగిన కథ—

మాణిక్యం అందాన్ని స్టయిలుని చూసి చాలామంది ప్రేమ అని వంకర్లు తిరిగే వారు. కొందరు లవ్‌లెటర్స్ రాసేవారు. వాటికి బదులురాసేది మాణిక్యం. అవి ఇలా వుండేవి:

"ఓహో గోపీగారా! మీరూ మీ బట్టలూ నేను వాడే సెంటు సీసాకి సాటిరావు. ఓహో రాజారావుగారా మీ మొఖం చూస్తే నాకు ప్రేమ కలగదు. నా జీవితంలో పాలు పంచుకునేవాడు సినిమాకి ముందు చూపే అడ్వర్టయిజ్‌మెంట్‌లోలా బ్రతికే తాహతు గల వ్యక్తి కావాలి- ఫలానా తార కొత్తచీర కట్టిందన్నా, అంగట్లో కొత్తగా అలంకరణ వస్తువు వచ్చిందన్నా నాకు నిద్ర పట్టదు. ఒకసారి వచ్చి నా అల్మారాలో చూడండి. ఎన్ని రకాల సెంటుసీసాలు, ఎన్నిరకాల స్నోలు, పౌడరులు, సబ్బులు వుంటాయో! నేనెందుకిలా ఉంచుకొంటాననిఅంటారా! మరి సినిమాలో చూడండి.ఎన్ని రకాలుగా సబ్బులు, పేస్టులు వాడమని చూపుతారు. ఏది వాడాలి అని తల బద్దలు చేసుకోకుండా అన్నీ వాడుతుం టాను...."

అలా ఇంకా ఏదో రాసేసేది. ఆ ఉత్తరాలు చదివిన గోపీ, రాజారావు తర్వాత ఆమెకి కన్పించలేదు.

క్రొత్త బ్లేడ్‌లాగా వుండే అమర్ ఆమెని ఆకర్షించాడు. అతను పెరగడమే విశిష్టంగా పెరిగాడు. లేవగానే ఒకరకం కాఫీ. ప్రైవేట్‌కి వెళ్ళే సమయంలో ఒకరకం కాఫీ. ముఖానికి ఒక సబ్బు. ఛాతీకి ఒక సబ్బు తర్వాత మరో సబ్బు ఇలా రుద్ది ఒంటిని శుభ్రపరుస్తాడు.

అతని తీరు ఆమెకి నచ్చింది. ఆ ప్రేమ సినిమాస్కోప్‌లా కాకముందే ఒక సంఘటన జరిగింది.

ఫస్ట్ అవర్ అయాక తర్వాత క్లాసు కేన్సిల్ అవడంతో మాణిక్యం రిక్షాకట్టించుకొని ఇంటికి వెళ్ళింది. ప్రతిరోజు ఇంటర్‌వెల్ సమయంలో వాడే సబ్బులూ, స్నోలు వేరే. అవి ఇన్ని రకాలుగా తయారయినప్పుడు ఈ పద్ధతిలోనే వాడాలి అంటుంది ఆమె. లేకపోతే వాటికి న్యాయం చేయలేమట. అలా తయారయి వెంటనే ఆమె వచ్చేసింది.అమర్ అంతే- ఇదే రకంగా బ్రతుకుతాడు. వీళ్ళిద్దరూ తెల్లవారుఝామున చదవడానికి నిద్ర లేచినపుడుప్రత్యేకమయిన సబ్బు వాడుతారు. అది ఈ మధ్య కొత్తగా తయారైందట. అందుకోసం తెల్లవారుఝామున ఈ తీట.

మాణిక్యం రాగానే అమర్ వచ్చాడు. ఇద్దరూ అలా నడిచి క్యాంటీన్‌కి వెళ్ళారు. అక్కడ అందరు గ్రోలే మామూలు కాఫీ నచ్చదు. అందుకని వీరికై డింగ్ డాంగ్ కాఫీని చేసే ఏర్పాటు అమర్ చేయించాడు.

ఇద్దరూ కాఫీ సేవించాక మాటల్లో పడ్డారు.

"నెక్స్ట్ క్లాసు ఏమిటి?"

"బాటనీ."

"అబ్బ! ఆ క్లాసంటే చిరాకు. ఆ లెక్చరర్ దగ్గర ఒకే కంపెనీ సెంట్ వాసన."

ఇంటింటా వాడుకానికి అందమైన ఉత్తమమైన
శ్రీ SREE కుట్టు మిషనులు వాడండి.

అన్నిరకముల స్పేరుపార్టులు అమ్మకమునకు సిద్ధముగానున్నవి
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ సంగీతా ఏజన్సీస్
ఫోన్: 74609 * 11/41/13, కందులవారివీధి, విజయవాడ-1.

SILENT MOVIE HOME CINEMA PROJECTOR
PRICE Rs. 150

Dance, Stunt & A Cinema Film Reels available
For detailed Catalogue Book and Cinema Film Price List send Postage stamps or M. O. for Rs. 2.50. Please write only in English.
Manufacturers :—
FILM COMPANY,
(Established Year 1967)
Post Box No. 269, Sivakasi-626 123, Tamilnadu.

సుఖ దాంపత్య జీవితమునకు పెండ్లిముందు తర్వాత కలుగు నరముల బలహీనత, గుప్తరోగములకు, సుఖ దీర్ఘచర్మవ్యాధులకు, సంతానములేని సోదరీమణుల సంతానము కొరకు ఉత్తమ ఆయుర్వేద చికిత్సకై సంప్రదించండి.

FOUNDER
ప్రసిద్ధి చెందిన సెక్స్‌వైద్యులు
Dr. BH. M.V.S. RAO
(Govt Regd)
ప్రతినెల ఈక్రింది తేదీలలో క్యాంప్ కలదు.

| | | | | |
|---|---|---|---|---|
| 3,4, | తేదీలలో | తిరుపతి | హోటల్ భీమాస్ | రైల్వేస్టేషన్‌వద్ద |
| 5,6, | తేదీలలో | నెల్లూరు | హోటల్ అజంతా | ట్రంక్‌రోడ్, |
| 7 వ | తేది | ఒంగోలు | హోటల్ అభిలాష్ | జి.టి.రోడ్, |
| 8,9, | తేదీలలో | కాకినాడ | ద్వారకా లంచ్‌హోమ్ | మెయిన్‌రోడ్, |
| 10,11, | తేదీలలో | వైజాగ్ | హోటల్ ఊటి | డాబాగార్డెన్స్, |

ఆశా క్లినిక్ (మేడపైన) విజయాటాకీస్‌వద్ద, విజయవాడ-2.
FOUNDER LATE Dr. BH. HANUMANTHA RAO.

అంది ఆమె.

"అవును. అతని దగ్గర ఒకే రకం సిగరెట్ వాసన. నాలాగ పదిరకాలు వాడడు."

"అవునా బ్రతకడం చేతకాని మనుషులు" అంది. అతను ఇకిలించాడు.

"బోటనీ క్లాసుకదా. పెన్సిల్ తెచ్చావా" అని మాణిక్యం పర్స్ చూసుకొంది. పెన్సిల్ వుందిగాని. ముక్కు విరిగింది. చెక్కుకొమ్మని పుస్తకంలో దాచిన బ్లేడ్ ఇచ్చాడు.

"మీరు థడ్ బ్లేడ్ వాడతారా.ఇంకా...."

"థడ్. రింపోజ్."


"ఓన్లీ-టు-ఛ. అవమానం. కనీసం పది రకాలయినా వాడాలి."

"ఏమో వాడలేకపోతున్నాను."

"అవమానం.ఈ బ్లేడ్‌తో నేను పెన్సిల్ చెక్కుకోలేను. నువ్వెంత గొప్పవాడవో అనుకొని మోసపోయాను. గుడ్‌బై మన ప్రేమకిక ఫుల్‌స్టాప్." మాణిక్యం చెంగు చెంగున నడుస్తూ వెళ్ళిపోయింది. ఆమె కోపం అంత ప్రమాదం....

వ్రతం అయాక ఇంటికి బయల్దేరారు. రిక్షాలో ఒకటే సాధింపు. ఇంటికి వచ్చాక సూట్‌కేస్ సర్దుకొని తన మెడలువంచి ఈ పెళ్ళి చేశారని ఏడుస్తూ వెళ్ళిపోయింది. ఆమె అభిమాన రచయిత్రి గొబ్బెమ్మ నవలల్లో కథానాయికలు ఆమెకి ఆదర్శం. ఆ రచయిత్రి రాసిన 'విడాకులు' నవలలో నదీ విహారం చేస్తున్న దంపతులకు ఏదో తగవు వచ్చి నాయిక అక్కడికక్కడే దెబ్బలాడేసి. నదిలో దూకి ఈదుకొంటూ వెళ్ళిపోతుంది. ఈ రోజు వ్రతంనుంచి అట్నించటే మాణిక్యం వెళ్ళిపోవాల్సింది. ఆదర్శాలు అందరూ ఆచరించలేరుకదా.

* * *



ఈ మాణిక్యం మనసుమార్చుకొని తిరిగి వచ్చేదెప్పుడని సుబ్బారావు రేలంగిస్వామిని అడిగాడు. అందుకు స్వామిగారు రేపు రమ్మని చెప్పి పంపారు.

ఆయన చెప్పిన టైమ్‌కి వెళ్ళితే రేలంగి స్వామిగారు ఖాళీచేసి వెళ్ళారని తెల్సి. సుబ్బారావుకి గుండెఆగినంత పనిఅయింది. ఖాళీగా వున్న ప్లాట్‌ని దిగాలుగా చూడ సాగాడు.

ఇంతలో ఆ ఇంటి యజమాని వచ్చి సుబ్బారావు పేరుని తెల్సుకుని రేలంగి స్వామి అతనికి ఇచ్చిన కవరుని. సుబ్బారావుకి అందించాడు.

బ్రదర్ సుబ్బారావ్!

మీ సమస్యకి పరిష్కారం నేను చూపలేను. మీకు "రోలు-మద్దెల" కథ తెలిసే వుంటుంది. మీ భార్యలాగే నా భార్య కాంతంకి కూడ అదే పిచ్చి. నాకు రెండు రోజులకి ఒకసారి స్నానం చేయడం అలవాటు. పెళ్ళయాక ప్రతిరోజు మూడుసార్లు చేయాలట! ప్రొద్దున ఒక సబ్బు - మధ్యాహ్నం ఒక సబ్బు- రాత్రి ఒకటి!!రుద్ది రుద్ది నా చర్మం లేచిపోయింది. ఇంక గంపెడు పిల్లలు. వారికి తల్లి పోలికే.ఆ అవస్థ పడలేక హిమాలయం వెళ్ళాను. అక్కడ బోర్ కొట్టి వచ్చాను కాని మళ్ళీ వెళుతున్నాను.

ఏదో ఒక సబ్బు పౌడర్‌తో బ్రతికే పెళ్ళాలు రాకపోవడం మన దురదృష్టం. దీనికంతా కారణం తెల్సుకొని ఇలాంటి మన స్త్రీత్వాలు అభివృద్ధి కానీయకుండా పరిశోధించదలచాను. దీవించు బ్రదర్....

ఉత్తరం చదివిన సుబ్బారావు ముఖం తీరుని మీరే ఊహించుకోండి.

